# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

ఆదివారం | 23 | జూన్ | 2024

పేజీలు: 8

### ప్రమాదకరంగా గుంత
# పట్టించుకునేవారేలేరా?




భూదాన్ పోచంపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి): పేద ప్రజలు తమ అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ దవాఖానకు వచ్చే వారికి దవాఖాన ముందు ప్రమాదకరంగా గుంత ఉండటంతో పట్టించుకునే వారే కరువయ్యారు. ఉదయం రాత్రి సమయంలో దవాఖానకు నిత్యం పలు సంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. అలాగే పాదచారులు నడుస్తుంటారు. ఈ గుంతలకు ఎలాంటి సూచికలు లేకుండా ఉండటంతో రాత్రి అయితే అటు ఇటు వెళ్లే వారికి ఇబ్బందిగా మారింది. అటుగా వెళ్లే స్థానికులు రోగులు సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వెంటనే గుంతలు పూడ్చి ప్రాణాపాయ ప్రమాదం నుండి ప్రజలను తప్పించాలని వేడుకుంటున్నారు.

### మినీ స్టేడియం నిర్మాణానికి
# రూ.కోటి మంజూరు

**మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ పాలకవర్గం**

**ఇండోర్ స్టేడియం మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన క్రీడాకారులు పట్టణ వాసులు**



హుజూర్ నగర్ జూన్ 22 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ పట్టణంలో యువతీ యువ కులు క్రీడాకారులు ఎన్నో ఏళ్లుగా ఇండోర్ క్రీడా మైదానం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. గత బిఆర్ఎస్ పాలనలో క్రీడా మైదానాలకు నిధులు కేటాయించినప్పటికి వాటి అమలులో నిర్లక్ష్యం వహించారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో అధికారం స్థాపించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి గా ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టి హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారు. ఉత్తం కుమార్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు

..మిగతా 2లో



### ప్రజల సమస్యల
# పరిష్కారమే ధ్యేయం

**ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి కోమటిరెడ్డి**

నల్లగొండ జూన్ 22, (ప్రజా జ్యోతి):ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ లోని తన క్యాంపు కార్యాలయం సమీపంలో గల మున్సిపల్ పార్కులో ప్రజల సమస్యలకు సంబంధించి వినతులను స్వీకరించారు. పలువురు సమస్యలను సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించారు. వివిధ సమస్యలకు సంబంధించి పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వద్దకు వచ్చి తమ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని

..మిగతా 2లో

### సోమవారం నాటి జిల్లా స్థాయి
# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్‌తో సహా అదనపు కలెక్టర్లు, ఇతర జిల్లా స్థాయి అధికారులు అందరూ మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరవుతున్న దృష్ట్యా జిల్లా స్థాయి ప్రజావాణి రద్దు**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



2

### డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎంపికైన
# బోళ్ల వెంకట్ రెడ్డి



2



# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

మొదటి పేజీ తరువాయి...

స్పష్టం చేశారు. సంబంధిత జిల్లా అధికారులంతా తమ వద్దకు వచ్చిన ప్రజల సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటికీ కట్టుబడి ఉండి ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు ఉన్నారు.

# మినీ స్టేడియం నిర్మాణానికి రూ.కోటి మంజూరు



మొదటి పేజీ తరువాయి...

చేపట్టిన అతికొద్ది కాలంలోనే హుజూర్ నగర్ పట్టణాన్ని అత్యంత సుందరంగా అభివృద్ధి చేసే క్రమంలో భాగంగా ఫణిగిరి గుట్ట వద్ద మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన నిరు పేదలకు అందించే లక్ష్యంగా పనులు వేగంగా చేపట్టడం తో పాటు ప్రధాన రహదారి విస్తరణ, రింగ్ రోడ్డు పనులు ప్రజావసన్ ఆధునీకరణ ముక్యాల బ్రాంచ్ కెనాల్ ఆధునీకరణ లైనింగ్ పనులు, క్రైస్త బరన్ గ్రౌండ్ నిర్మాణం తోపాటు పట్టణ ప్రజలు యువత క్రీడాకారులు ఎన్నో ఏండ్లు గా ఎదురు చూస్తున్న మినీ స్టేడియం నిర్మాణానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని శనివారం ప్రభుత్వం నుండి కోటి రూపాయల నిధులు మంజూరు చేయించారు. హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలో మినీ స్టేడియం నిర్మాణ పనులకు నిధులు మంజూరు కావడం పట్ల మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి , కౌన్సిలర్లు ప్రజల తరుపున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎంపికైన బోళ్ల వెంకట్ రెడ్డి

**డీసీఎంఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో పాల్గొన్న రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




నల్లగొండ జూన్ 22(ప్రజాజ్యోతి): నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్ గా ఎన్నికైన బోళ్ల వెంకటరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు రోడ్లు మరియు భవనాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ప్రమాణ స్వీకారానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఘన స్వాగతం పలికారు డీసీఎంఎస్ అధికారులు. డీసీఎంఎస్ చైర్మన్ గా ఎంపికైన బోళ్ల వెంకట్ రెడ్డికి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చైర్మన్ చాంబర్ వరకు తీసుకెళ్లి చైర్మన్ సీట్ లో కూర్చోబెట్టి ఎంపిక పత్రాన్ని అందజేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. గత కొంతకాలంగా వైస్ చైర్మన్ గా ఉన్న దుర్గంపూడి నారాయణరెడ్డి చైర్మన్గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డీసీఎంఎస్ లో ఉన్న డైరెక్టర్లందరూ ప్రస్తుతం కేతపల్లి పిఎసిఎస్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న బోళ్ల వెంకట్ రెడ్డిని చైర్మన్గా ఎన్నుకోవడంతో ఆయన నూతన చైర్మన్గా నల్గొండ పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు నూతనంగా ఎంపికైన చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం నల్గొండ డీసీఎంఎస్ పాలక వర్గంలో చైర్మన్గా బోల్ల వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ గా దుర్గంపూడి నారాయణరెడ్డి, డైరెక్టర్లుగా గుడిపాటి సైదులు, ధనాపత్ జయరాం, దొంగర వెంకటేశ్వర్లు, నెల్లూరు ఉషారాణి, ఎస్ అనురాధ, కొండ సరిత, కర్నాటి లింగయ్య లు ఉన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డి సి ఓ కిరణ్ కుమార్ డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ నాగిళ్ల మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

# సోమవారం నాటి జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ తో సహా అదనపు కలెక్టర్లు, ఇతర జిల్లా స్థాయి అధికారులు అందరూ మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరవుతున్న దృష్ట్యా జిల్లా స్థాయి ప్రజావాణి రద్దు**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



నల్లగొండ జూన్ 22(ప్రజాజ్యోతి): ఈ సోమవారం జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సోమవారం నుండి మండల స్థాయిలోనే జిల్లా స్థాయిలో నిర్వహించినట్లుగానే ప్రజావాణి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నందున జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిర్యాదుదారులు జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు సమర్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సోమవారం నుండి నల్గొండ జిల్లాలోని 33 మండలాలతో పాటు, నల్గొండ, దేవరకొండ, మిర్యాలగూడ మున్సిపాలిటీలలో సైతం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన, ఆయా మండలంలోని ప్రజలు వారికి సంబంధించిన ఫిర్యాదులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని కోరారు. మండల స్థాయిలో సైతం జిల్లా లో మాదిరిగానే ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, మధ్యాహ్నం 2 గంటలకు ముగుస్తుందని మండల స్థాయి లో అన్ని రకాల సమస్యలను ప్రజావాణిలో సమర్పించవచ్చని తెలిపారు. ముఖ్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు, భూములు ఇతర సమస్యలను సైతం ఈ ప్రజావాణి కార్యక్రమాల్లో సమర్పించవచ్చని పేర్కొన్నారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన జరుగుతుందని, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, మండల విద్యాధికారి ,వ్యవసాయ అధికారి, ఏపిఎం తోపాటు,ఇతర అధికారులు మండల ప్రజావాణి కార్యక్రమంలో ఉంటారని ,జిల్లాలో మాదిరిగానే ఫిర్యాదుదారులకు రసీదు ఇవ్వడం జరుగుతుందని, అంతేకాక ప్రతి ఫిర్యాదుకు ఒక ఒక ఐడి నెంబర్ ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో పరిష్కారం కానీ ఫిర్యాదులు 15 రోజుల తర్వాత జిల్లా స్థాయి ప్రజావాణిలో సమర్పించవచ్చని ఆయన స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో తిరిగి ప్రజావాణి కార్యక్రమం ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంచికంటి సిద్ధార్థ

నల్లగొండ జూన్ 22, (ప్రజా జ్యోతి): నల్లగొండ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ పట్టణానికి చెందిన మంచికంటి సిద్ధార్థను నియమించారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇటీవల యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీలో పలువురికి అవకాశం కల్పించగా నల్గొండ యువజన కాంగ్రెస్ పట్టణ కార్యదర్శిగా ఉన్న మంచికంటి సిద్ధార్థను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించింది. శనివారం నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా సిద్ధార్థ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన నియామకానికి కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్,పాదం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,జూన్ 22 (ప్రజాజ్యోతి): రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించి క్యాబినెట్ ద్వారా,ఆమోదం చేసిన తెలంగాణ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి భువనగిరి పట్టణం లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి రాక ముందు రైతుల కు 2లక్షల రుణ మాఫీ చేస్తా అని ముఖ్యమంత్రి ప్రకటించారని ఆయన అన్న మాట,ప్రకారం నేడు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులందరు సంతోషం గా ఉన్నారని ఏక కాలం లో లక్షల రుణమాఫీ జరగడం ఇదే తొలిసారి అని అన్నారు.





గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రైతుల ఏ మాత్రం సంతోషం గా లేరని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత.రైతులందరు ఆనందంగా ఉన్నారని,అలాగే ధరణి సమస్యలు కూడ అన్ని పరిష్కారం అవుతున్నాయని రైతులకు,సామాన్య ప్రజలకు మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్,పట్టణ అధ్యక్షులు,ఎంపిపి నరాల నిర్మల డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహార్,పీసీసీ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్,పీసీసీ డెలిగేట్ తంగెళ్ల పల్లి రవికుమార్,మహిళా పట్టణ అధ్యక్షులు కాళ్య స్వాతి,యువజన కాంగ్రెస్ నాయకురాలు శ్రీలత రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో గణపవరం చెరువు

**రోజురోజుకు తగ్గుతున్న చెరువు భూమి**

**పలు సమావేశాల్లో మంత్రి ఆదేశించిన పట్టించుకోని అధికారులు**

**కొక్కిరేణి పిఏసిఎస్ చైర్మన్ చందా చంద్రయ్య**



మునగాల జూన్ 22 (ప్రజా జ్యోతి): మునగాల మండలం గణపవరం చెరువు కబ్జాదారుల చేతిలో పడి 200 ఎకరాలు ఉన్న చెరువు ప్రస్తుతం 50 ఎకరాలకు చేరిందని, చెరువు భూమిని ఆక్రమించుకొని ఆ భూమిలో 30 బోర్లు 50 బావులు తవ్వించి ఆక్రమించుకున్నారని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన పలు సమీక్ష సమావేశాలలో గణపవరం చెరువు పై సర్వే నిర్వహించి పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా, సర్వే నిర్వహించి చెరువు హద్దులు గుర్తించి అక్రమణదారుల నుండి చెరువును కాపాడాలని కొక్కిరేణి పిఏసిఎస్ చైర్మన్ చందా చంద్రయ్య అన్నారు.



## జిల్లా సామాజిక శిక్షణ తరగతులను

# జయప్రదం చేయండి



నాంపల్లి,జూన్, 22 (ప్రజా జ్యోతి): సమాజంలో అట్టడుగున ఉన్న నిమ్న జాతులు సమగ్ర అభివృద్ధి చెందాలంటే సమాజంలో వస్తున్న మార్పులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని దానికోసమే విజ్ఞాన తరగతులు ఈ నెల 26, 27న నిర్వహిస్తున్నట్టు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ తెలిపారు. నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లగొండ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులు విజ్ఞాన కేంద్రం అంబేద్కర్ భవన్ కి ఎదురుగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ హాజరై మాట్లాడుతూ దళిత , గిరిజనులకు ప్రభుత్వాలు అందించాల్సిన సంక్షేమ పథకాలు బడ్జెట్ కేటాయింపులు లేక అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సరైన వసతులు లేక పక్కా భవనాలు లేవు. గ్రామాలలో దళితవాడల అభివృద్ధి ఆమడ దూరంలోనే మిగిలిపోయిందని అన్నారు. వేగంగా ప్రైవేట్ రంగం విస్తరిస్తుందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాల్సిన పరిస్థితి అవసరమనే తెలిపారు. దళిత గిరిజన సమస్యలపై సమగ్రంగా చర్చించుటకు రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా 200 మంది కెవిపిఎస్ కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు. విజ్ఞాన తరగతుల వలన భవిష్యత్తులో తీసుకోవలసిన ఉద్యమాలు పోరాటాలు సంక్షేమంపై దృష్టి పెట్టడానికి కార్యాచరణా రూపొందించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కె.వి.పి.ఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల నరసింహ, కుర్పాటి శ్రీను, యాదయ్య,రాజశేఖర్,,యేసయ్య వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# 2024 జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపికైన ఎన్‌విఎన్ బ్రహ్మచారి

**ఈనెల 25న అందజేయనున్న బహుజన సాహిత్య అకాడమీ**





మిర్యాలగూడ, జూన్ 22,( ప్రజా జ్యోతి ): బహుజన సాహిత్య అకాడమీ ప్రతి ఏటా అందించే జాతీయ సేవా రత్న అవార్డు కు మిర్యాలగూడ పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ యూనియన్ నాయకుడు నారా బత్తుల వెంకట నాగ బ్రహ్మచారి ఎంపికయ్యారు. ఈనెల 25వ తారీఖున హైదరాబాదులోని లింగంపల్లి లో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. 2014లో మిర్యాలగూడలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ ప్రారంభించి 1500 మందికి లేబర్ కార్డులు ఇప్పించారు. సుమారు 200 కుటుంబాలకు లబ్ధిచేకూరేలా పరిహారం అందేలా కృషి చేశాడని, పేదింటి ఆడపిల్లల వివాహ సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందజేయడం, బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేయడం ద్వారా నిరంతరం సామాజిక సేవకు కృషి చేశాడని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో తన వంతు సహాయంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారని, తన వృత్తి తో పాటు సేవే మార్గంగా ఎంచుకున్న బ్రహ్మచారికి జాతీయ సేవరత్న అవార్డు లభించటం హర్షనీయమని యూనియన్ సభ్యులు తెలిపారు. సామాజిక సేవతో ముందుకు వెళ్లే బ్రహ్మచారికి మరిన్ని అవార్డులు వరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అక్రమంగా నడుస్తున్న పలు ఆసుపత్రులను సీజ్ చేసిన వైద్య అధికారులు



చౌటుప్పల్,జూన్ 22 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్,పాపారావు ఆదేశానుసారం ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్,యశోద మరియు డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్ ,కాటమ రాజు(ఎం ఒ) చౌటుప్పల్ మండలాల్లోని పలు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఏవైతేఅనుమతి తీసుకోలేని,హాస్పిటల్స్ ఉన్నయో వాటిని గుర్తించి సీజ్ చేయడం జరిగింది. అందులో సాయిరాం,ఎముకల ఆసుపత్రి, ప్రియాంకా,ఎముకల ఆసుపత్రి, సంజీవిని ఫిజియోథెరపీ ఆసుపత్రి,అర్షమోలల ఆసుపత్రి లను సీజ్ చేయడం జరిగినది . అర్హత గల డాక్టర్ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అర్హత లేని డాక్టర్లు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడవద్దని తెలియజేశారు అర్హత లేని డాక్టర్లు అనుమతి లేని వైద్య



శాలలతో ప్రజలకు వైద్యం చేయరాదని తెలియజేశారు అలా వైద్యము చేసినచో వారిపైన కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు.

# రామన్నపేట అభివృద్ధికి నిధులు కేటాయించాలి ఎంపిపి

రామన్నపేట, జూన్ 22 ప్రజా జ్యోతి: రామన్నపేటలో పలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న ఖాళీస్థలలలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని స్థానిక ఎంపిపి పూస బాలమణి భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిని, ఎమ్మెల్యే వేముల వీరేశంను కోరారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరడంతో భారీ వర్షాలకు భవనం అంతా కురుస్తుందని, సరిపడు డాక్టర్లు లేకపోవడంతో రొగులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీగోడ, అతిధిగృహం చుట్టూ ఉన్న ఖాళీస్థలంలో మడిగెల నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని ఆమె తెలిపారు. రామన్నపేట రైల్వే స్టేషన్ లో రద్దు అయిన రైళ్లను పునఃప్రారంభించాలని, భువనగిరి-చిట్యాల రోడ్డు వెంట సెంటర్ లైటింగ్, ఏర్పాటు చేయాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు.



# భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**24న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చెయ్యాలి**

**సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు**



భూదాన్ పోచంపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట చేస్తున్న కార్మికులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈనెల 24వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమం జయ ప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజన కార్మికు లకు కనీస వేతనం కూడా ఇవ్వకుండా వెట్టి చేయించుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కనీస వేతనం 26000 అమలు చేసి ఈఎస్ఐ పీఫ్ సౌకర్యాలను కార్మికులకు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ దేవి దేవాలయంలో చండీ హొమము

భూదాన్ పోచంపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ దేవి దేవాలయంలో మూలా నక్షత్రం సందర్భంగా శ్రీచండీ సహిత రుద్ర హొమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాల యం భక్తీ శ్రద్ధతో చండి హొమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు సురపల్లి రాము ఉపాధ్యక్షులు చిన్నగిరి దామోదర్ ప్రధాన కార్యదర్శి కడవేరు రమేష్, కోశాధికారి తడాకా వెంకటేష్ సీత రాజేంద్రప్రసాద్ కడవేరు చంద్రమౌళి మెరుగు నందం దోర్నాల మధుసూదన్ భాస్కర్ సురపల్లి వాసుదేవ్ మంత్రి రాములు చిక్క బిక్షపతి ఏల కిరణ్ కుమార్ వనం కృష్ణ గుజ్జ శ్రీనివాస్ తడక అనిల్ కుమార్ గర్దాసునరేష్ వేముల శీనుసీత చందు బిట్ల గణేష్ నామాల హరిబాబు అడిపాముల లక్ష్మీ నాగేష్ కస్తూరి సుజాత బాబు వేముల భ్రమరాంబ వాసుదేవ్ పాల్గొన్నారు.



# రుణమాఫీపై హర్షం వ్యక్తం చేసిన రైతులు

**సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి ఉత్తమ్ ,ఎమ్మెల్యే పద్మావతి ఫ్లెక్సీలకు పాలాభిషేకం**



మునగాల జూన్ 22 (ప్రజా జ్యోతి): శుక్రవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలుపై నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్నదని బరాఖత్ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే సామేలు అన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో రుణమాఫీపై నిర్ణయం తీసుకోవడంతో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల ఫ్లెక్సీలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సామేలు మాట్లాడుతూ మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ ఇస్తానన్న హామీని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ అన్నమాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్‌లో.. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. రాహుల్ మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరమని అయినప్పటికీ ప్రత్యేకంగా సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. 2006లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో 13వేల కోట్ల తో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసి రైతుల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వముగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం చంద్రారెడ్డి,రణబోతు రామిరెడ్డి, వీరారెడ్డి, కుందూరు పిచ్చిరెడ్డి,దొంతిరెడ్డి మోహన్ రెడ్డి, రామనర్సిరెడ్డి,నర్సిరెడ్డి, చోగొండి శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, మాదాసు నాగయ్య, వీరాచారి, ముకర వీరయ్య, గడ్డం కోటేశ్వరరావు, జిల్లేపల్లి నాగయ్య, రాంబాబు, వెంకన్న,అక్బర్, నాగుల్ పాషా, కొటేష్, రాయి వీరాబాబు, పలువురు రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..



# జిల్లా సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి

నాంపల్లి,జూన్ ,22(ప్రజా జ్యోతి):నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. చివరి జిల్లా సర్వసభ్య సమావేశానికి నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, నాంపల్లి డివిజన్ ఏర్పాటు చేయాలని, మండలంలో పలు గ్రామాల్లో సమస్యలను సమావేశంలో వివరించారు. చివరి సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి ఏవి రెడ్డిని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి లు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# 24న జరిగే అంగన్వాడీల ధర్నా జయప్రదం చేయండి



నాంపల్లి, జూన్, 22 (ప్రజాజ్యోతి): అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యడమ సుమతమ్మ పిలుపునిచ్చారు. శనివారం గత ప్రభుత్వం అంగన్వాడిల సమస్యల పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందుల గురిచేసిందని ఆ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 24 రోజుల సమ్మె చేస్తే కాంగ్రెస్ పార్టీ అంగన్వాడి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా అంగన్వాడీలకు తక్షణమే 18 వేల వేతనం చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు హెల్పర్ కు 5 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు లక్ష రూపాయలు ఆయాకు 50 వేలు మాత్రమే చెల్లిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని అన్నారు. అంగన్వాడి లపై పనిబారం తగ్గించాలని ,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని , ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 24న జరిగే ధర్నాలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాంత కుమారి, యాదమ్మ, ఇందిరా,స్వరాజ్యం, స్వప్న, విజయ, సరస్వతి, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పురపాలిక అభివృద్దే ధ్యేయం

**మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి**



హాలియా, జూన్22 (ప్రజాజ్యోతి): పట్టణ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని హాలియా మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు,చేపట్టాల్సిన150 అభివృద్ధి పనులపై పాలకవర్గంతో చర్చించారు. అభివృద్ధి పనుల నిర్మాణం చేపట్టడం కోసం పాలకవర్గం ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ మున్వర్ అలి, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మ,అన్నెపాక శ్రీనివాస్,దేపావత్ ప్రసాద్ నాయక్, గౌని సుధారాణి,తక్కెళ్ళపల్లి ఎల్లమ్మ,వర్ర వెంకట్ రెడ్డి,నల్లబోతు వెంకటయ్య,నల్లగొండ సుధాకర్, కోఆప్షన్ సభ్యులు చాపల సైదులు, డొమ్నిక్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలంటూ వినతి పత్రం డిఎంకు సమర్పించారు

రాజాపేట, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) నర్సాపూర్ గ్రామానికి విద్యార్థుల సౌకర్యం కోసం బస్సు సౌకర్యం కల్పించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు శనివారం తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఉదయం సాయంత్రం వేళలో విద్యార్థులకు బస్సులు ఏర్పాటు చేయాలని, గతంలోని నైట హాల్ట్ సికింద్రాబాద్ బస్సును కూడా పునరుద్ధరించాలని ఆయన కోరారు.



# బైపాస్ రోడ్డు ఆప్షన్ మూడు ని వెనక్కి తీసుకోవాలని బాధితులకు అండగా క్లాక్ టవర్ సెంటర్లో బీజేపీ మహా ధర్నా

నల్లగొండ జూన్ 22 (ప్రజా జ్యోతి): నల్లగొండ లోని నకేరేకల్ నుండి నాగార్జునసాగర్ హైవే 565 కి నల్లగొండ పట్టణం బయట నుండి బైపాస్ రోడ్డు అలైన్మెంట్ ఆప్షన్ ఒకటి అలాగే ఆప్షన్ రెండుని కాదు అని మూడు ని ఎంచుకోవడంతో సుమారు మూడు వేల మంది మధ్యతరగతి వారు వారి ఇండ్ల స్థలాలను అలాగే ఇండ్లను కొల్పేయే అవకాశం ఉంది దానికి నిరసనగా ప్రతి రోజు బైపాస్ బాధితులు వారి సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే అలాగే బీజేపీ ఆధ్వర్యంలో నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డా,నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండ బైపాస్ నేషనల్ హైవే 565 లో అలైన్మెంట్ లో ఆప్షన్ ఒకటి రెండు ని కాదు అని ఆప్షన్ మూడు ని ఎంచుకోవడం జరిగింది దీనివల్ల ప్రజలకు అత్యధిక నష్టం వాటిలుతుంది. బాధితులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలవడానికి పోయిన వారిని పట్టించుకోకుండా పక్కకు తప్పించి కారును ముందుకు తిసుకుపోయినారు మీకు ఓట్లు వేసి గెలిపించి నలగొండ ప్రజలని ఈ విధంగా అవమానిస్తావా కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోయి లేకుండా ఉన్నారు పట్టణం ని రెండు ముక్కలు గా చేసే ఈ రోడ్డు వేయవద్దు అని అన్నారు.రాత్రికో మాట పొద్దున ఒక మాట మాట్లాడుతున్న మంత్రి ప్రజలు నీ పాలన మీద ప్రజలు విసుగిపోయారు.మీ పతనం మొదలు





అయినది. ధర్నాలతో ఊరుకోం నీ ఇంటిని ముట్టడిస్తాం అన్నారు.మంత్రి ఆలోచన చేయాలి నువ్ ప్రజల పక్షాన ఉన్నవా లేక నీ తొత్తుల పక్షాన ఉన్నవా అని అడిగారు.నీకు లబ్ధి చేకూరే విదంగా చేస్తున్నావ్ అని అన్నారు.గెలిచిన మంత్రి నల్లగొండలో ఉండడు, ఓడిన కానీ నల్లగొండలో ఉండడు నల్లగొండ ప్రజలను నట్టిఏట్లో ముంచాడు అని అన్నారు.ప్రజా ఉద్యమానికి మేము నాంది పలికినం మూడు వేల కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అన్నారు.సమస్య పరిష్కారం అయ్యే వరకు మేము నిద్రపోము నిన్ను నిద్రపోనియ్యం అన్నారు.ఈ విషయం మీద కలెక్టర్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. వారికి అండగా ఉండి వారికి న్యాయం చేకూరే వరకు పోరాటం చేస్తాము అలాగే మా జాతీయ నాయకులతో మాట్లాడి మా తరపున మేము వారికి అండగా ఉంటామని తెలియజేశారు ఖబర్దార్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నువ్వు నల్లగొండలో తిరగాలంటే ఇలాంటి ప్రజలకు నష్టం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటే నిన్ను తిరిగనిచ్చేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధి అనేది ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి తప్ప వారి లాభం కోసం ఉండకూడదు అన్నారు.గత కొన్ని ఏండ్లుగా రూపాయి రూపాయి పొదుపు చేసిన మధ్యతరగతి, పేదల ఇండ్లు స్థలాలు కోల్పోతున్నారు.అభివృద్ధి పేరుతో అరాచకాలు చేస్తున్నారు అని ఇకనైనా వారు అమలు చేయాలనుకుంటున్న ఆప్షన్-3 ను వెనక్కి తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, పార్లమెంట్ కోకన్వీనర్ పిల్లి రామరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,పోతేపాక లింగస్వామి,కోశాధికారి ఫకీరు మోహన్ రెడ్డి,అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల వెంకటేశం, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి,నల్లగొండ మండల అధ్యక్షుడు బొగరి అనిల్ కుమార్,తిప్పర్తి మండల అధ్యక్షుడు,పల్లె ప్రకాష్,కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు,గుర్రం ధనలక్ష్మి వెంకటేశ్వర్లు,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్,యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖి, ప్రధాన కార్యదర్శి రేవల్లి కిరణ్,వట్టి కోటి దుర్గ,కానుగు గోపి,పట్టణ ప్రధాన కార్యదర్శి గాలి శ్రీను,పగిడి మహేష్,తిప్పర్తి మండల ప్రధాన కార్యదర్శి మధు,నేవర్స్ నీరజ,మునగాల సుధారాణి మరియు భూ నిర్వాసిత బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులకు ఏకరూప దుస్తులు పంపిణీ



హాలియా, జూన 22 (ప్రజా జ్యోతి) : హాలియా పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి 2024- 25 ఆర్థిక సంవత్సరానికి పారిశుధ్య కార్మికులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాలియా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ మున్వర్ అలి,కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య,అన్నెపాక శ్రీనివాస్,వర్ర వెంకటరెడ్డి,దేపావత్ ప్రసాద్ నాయక్,తక్కెళ్ళపల్లి సైదులు, మేనేజర్ అబ్దుల్ రషీద్,శానిటరీ ఇన్స్పెక్టర్,పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు



నల్లగొండ జూన్ 22(ప్రజాజ్యోతి): నూతన జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సి. నారాయణరెడ్డి కి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు తెలంగాణ గజిటెడ్ అధికారుల జిల్లా సంఘం అధ్యక్షులు ఎం డి ముజిబుద్దిన్, జనరల్ సెక్రటరీ ఎం. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మంగ్యా నాయక్, సందీప్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ అమరేందర్ గౌడ్, ఎండి హనీఫ్, తదితరులు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధితులకు 25 వేల ఆర్థిక సాయం



చిట్యాల జూన్ 22(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దుబ్బ గోపాల్, జనపాల మహేష్, ఆశీర్వాదం మరియు మర్రి యాదయ్య ల ను పరామర్శించి గుత్తా మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పంపించిన 25,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేసిన ఉరుమడ్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు ,మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, ఉయ్యాల నరేష్, పందుల గోపాల్, మర్రి రమేష్,పాకాల దినేష్, మేడబోయున శ్రీనివాస్,పోలగోని శంకరయ్య, గంగాపుర%శీ% వెంకన్న, రూపని యాదయ్య, రూపని బిక్షం, బోయ స్వామి, మర్రి కిరణ్,మందుగుల కుమార్, జనపాల ప్రభాకర్, సోమనబోయున మహేష్, కంబాలపలి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

మఠంపల్లి జూన్ 22 ప్రజా జ్యోతి: మతంపల్లి మండలంలోని యాతవాకిళ్ళ గ్రామంలోని ఎస్సీ కాలనీ ఎంపీపీస్ స్కూల్ నందు మన ఊరు మనబడి కార్యక్రమంలో పాఠశాలకు శనివారం బాల బాలికల సౌకర్యార్థం కూర్చున్నట్టుకు వీలుగా ఉండే సుమారు 20 టేబులను స్కూలు స్టార్ట్ అయిన వెంటనే ప్రభుత్వం పాఠశాలకు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఆదర్శ పాఠశాల సభ్యులుతో పాటు గ్రామ పెద్దలు పాఠశాలను సందర్శించి ఉచిత పార్య పుస్తకాలు విద్యార్థినులకు అందజేయడం జరిగినదిఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, మాజీ సర్పంచ్ బుడిగ కాశయ్య,కుక్కల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, సామాగ్రి పంపిణీ



రాజాపేట జూన్ 22 ( ప్రజా జ్యోతి) రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల స్థలదాత, గదుల నిర్మాణ దాత అయిన సంగి శెట్టి శంబయ్య పేరున విద్యార్థులకు ఉచితంగా పార్యపుస్తకాలు, ఇతర వస్తు సామాగ్రిని అందజేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. మనోజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘీశెట్టి కుమారుడు అయిన రవికుమార్, కూతురు గడ్డమీది పద్మ, మనుమలు మనవరాలు సంగిశెట్టి విశ్వనాథ్, సంగిశెట్టి స్వప్న పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు పార్యపుస్తకాలు ఇతర సామాగ్రిని అందజేసినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంగిశెట్టి సమ్మయ్య గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బింగి భాస్కర్, మొక్క ఆంజనేయులు, కీసరి రమేష్, శ్రీ శ్రీనివాస చారి, నవీన్ కుమార్ గారు శ్రీ నరేందర్ రెడ్డి, అరుణ కుమారి, నవమి నీరద, నాగలక్ష్మి, బాల భవాని, శోభ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయం

చిట్యాల జూన్ 22(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఇటువంటి గుండబోయిన కుమార్ వయసు 60 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు. శనివారం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట నూతి వెంకటేశం, తెలుచూరి సైదులు, ఏర్పుల యాదయ్య, గుండెబోయి నరసింహ, కాట%శీ% గణేష్, భైరవుని విజయ్, గుండెబోయిన మహేష్, గుండెబోయిన మచ్చగిరి, నూతి గణేష్, గోలి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# 11 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత



తిరుమలగిరి జూన్ 22 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండలం రాజా నాయక్ తండకు చెందిన మాలోత్ రంగమ్మ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 11 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని సమాచారం మేరకు తిరుమలగిరి ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి అక్రమంగా నిలువ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని రంగమ్మ ఇంట్లో పిడిఎస్ బియ్యాన్ని నిలువ ఉంచిన యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ధరావత్ బిచ్చ , అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొన్నామని తెలిపారు అతన్ని విచారించగా తాను చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, ఇతర ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తూ అక్రమ లాభం పొందుతున్నట్టు చెప్పాడని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సత్యనారాయణ తెలిపారు

# అనాధాశ్రమంలో అన్నదానం



కోదాడ టౌన్ జూన్ 22 ( ప్రజా జ్యోతి): అనాధాశ్రమం లో శనివారం వేముల విజయశంకర్ (సాల్మన్ రాజు) మూడో వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని అశోక్ నగర్ లో ఉన్న శనగల రాధాకృష్ణ అనాధ ఆశ్రయంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దావీదు రాజు, గుంజ సైదులు, వేముల భాస్కర్, గుంజ వీరస్వామి, గుంజ కృష్ణ బాబు, మాదుగుల రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఇన్స్ పైర్ అవార్డుకు ఎంపికైన బుగ్గ భార్గవి



రాజాపేట, జూన్ 22 (ప్రజా జ్యోతి) రాజపేట మండలం పారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని బుగ్గ భార్గవి జాతీయ ఇన్స్ పైర్ అవార్డుకు ఎంపికయింది. శనివారం ఈ సందర్భంగా ఎంఈఓ జంగిటి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఎం. శశి కుమార్, అప్పటి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బుస్సా రమేష్ గుప్తా, వారి పల్లి గ్రామస్తులు అన్ని పార్టీల బాధ్యులు భార్గవిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో పా రుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ప్రగతికి పునాదులు వేసిన పార్టీ తెలుగుదేశం

**బడుగు లక్ష్మయ్య**



చౌటుప్పల్ జున్ 22 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ లో ప్రగతికి పునాదులు వేసిన పార్టీ తెలుగుదేశం మని టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి బడుగు లక్ష్మయ్య అన్నారు. శనివారం టీడీపీ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ అధ్యక్షతన ఊరురా టీడీపీ జండా పండగ కార్యక్రమని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యతిధిగా బడుగు లక్ష్మయ్య హాజరై తుప్రాన్ పేట్, దండు మల్కాపురం, ధర్మోజి గూడెం గ్రామాలలో టీడీపీ జండా ను ఎగరవేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజల కోసం వృద్ధాప్య పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, ఉచిత విద్యుత్, రెండు రూపాయలకే కిలో బియ్యంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్ర వే శ పెట్టా ర న్నా రు. బీసీ లు, మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా చైతన్య కావడం కోసం రాజ్యాధికారంలో భాగ స్వామ్యం కల్పించి ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రయత్నం చేశారని తెలిపారు. టీడీపీ హయాం లో తెలంగాణ లో చేసిన అభివృద్ధి పజలకు తెలియజేయాలని కార్యకర్త లను కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, నల్ల పర్వతాలు యాదవ్, గుమ్మడి అంజిరెడ్డి, పాశం రఘుపతి, సుంకరి జంగయ్య గౌడ్, ముత్యాల పాపిరెడ్డి, గుర్రం నరసింహ, గొంగిని కృష్ణ తేజ, బోసి నరసింహ, దేప నగేష్, సాదక్ అయోధ్య, సామట్ల బిక్షపతి, జాంగిర్, కృష్ణమూర్తి,బండారు శంకరయ్య, బండారు నరసింహ, పిసాటి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**టీడీపీ నూతన గ్రామ శాఖల ఎన్నిక :**

తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ శాఖలను మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి బడుగు లక్ష్మయ్య సమక్షంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తూప్రాన్ పేట్ అధ్యక్షుడిగా ఆర్జల అంజిరెడ్డి, దండు మల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా బుర్ర ముత్యాలు, ధర్మోజి గూడెం అధ్యక్షుడిగా గుర్రం యాదగిరిని ఎన్నుకున్నారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షులకు బడుగు లక్ష్మయ్య అభినందనలు తెలియజేశారు.

# పారిశుద్ధ్య కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

**సిఐటియు మండల కన్వీనర్ సయ్యద్ రన్మియ**



మఠంపల్లి జూన్ 22 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమావేశం మండల స్థాయి సమావేశం గురువారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కన్వీనర్ రన్మియా పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని వాళ్లకు రావాల్సిన యూనిఫాంలు ఇవ్వాలని పెండింగ్ వేతనలు వెంటనే చేలించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి దాసు,నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు ఆలేటి కాశయ్య, విజయలక్ష్మి, కోశాధికారి బి బిక్షు నాయక్, విమల, కుమారి,భూక్య సైదా నాయక్,నాగలక్ష్మి కోటేశ్వరరావు, ప్రభాకర్, రామవత్ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# సంఘాల నుండి ప్రైవేట్ స్కూళ్లకు రక్షణ కల్పించాలంటూ ట్రస్మా ఆధ్వర్యంలో ఆర్డిఓ,డిఎస్పి లకు ఫిర్యాదు

**ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ స్కూళ్లు నిర్వహిస్తున్నాం**

**నోలాస్ -నో ప్రాఫిట్ బేస్ లో పుస్తకాలు విక్రయించుకునేందుకు తమ వద్ద కోర్టు ఉత్తర్వులు ఉన్నాయంటూ వెల్లడి**





మిర్యాలగూడ, జూన్ 22, (ప్రజాజ్యోతి): చిన్నచిన్న అంశాలపై పని కట్టుకొని బెదిరింపులకు పాల్పడుతున్న కొన్ని సంఘాల నుండి తమకు రక్షణ కల్పించాలంటూ సార్ మీరు ఉన్నప్పుడే ప్రార్థన చేయాలి తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ 'ట్రస్మా' ఆధ్వర్యంలో పలు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు శనివారం మిర్యాలగూడ ఆర్డీవో,డీఎస్పీ లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీరామ కవచం నాగరాజు, శ్రీనివాస్ చారిలు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే తాము ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఒకటి నుండి 5వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు సక్రమంగా సరఫరా చేయలేకపోవటం వల్ల తల్లిదండ్రుల కోరిక మేరకు సొంతంగా ముద్రించిన కాకుండా మార్కెట్లో అందుబాటులో ఉన్న వాటిని నో లాస్,నో ప్రాఫిట్ బేస్ లో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నామని దీనికి తమ వద్ద కోర్టు ఆర్డర్ కూడా ఉన్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయం మేరకు గవర్నింగ్ బాడీ తీర్మానం ప్రకారం ఫీజులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్1 /1994 ప్రకారం 10 సంవత్సరాల వరకు రెన్యువల్ గుర్తింపు పొంది ఉన్నామని,అనుమతి సమయంలో పాఠశాలకు సంబంధించిన అన్ని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. విద్యాహక్కు చట్ట ప్రకారం 25శాతం విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని ఎలాంటి నిబంధనలు లేవని, గత ప్రభుత్వం కూడా దీనిని అసెంబ్లీలో తిరస్కరించిందని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు ఆర్టిఐ చట్టం ప్రకారం సమాచారాన్ని ఎవరికీ ఇవ్వరాదని కోర్టు నుండి ఉత్తర్వులు తమ వద్ద ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల వలన సుమారు 5వేల మంది ఉపాధ్యాయులు, బోధినేతర సిబ్బంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. కానీ కొన్ని సంఘాల నాయకులు ఏవో సాకులతో పాఠశాలలపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అంతేకానీ పాఠశాలలపై దౌర్జన్యానికి పాల్పడొద్దని విజ్ఞప్తి చేశారు. అలాంటి సంఘాలపై రక్షణ కల్పించాలంటూ ఆర్డీవో జి శ్రీనివాసరావు, డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు లకు ఫిర్యాదు చేశారు. ఇదే అంశంపై మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ఎవరైనా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను, యాజమాన్యాలను ఇబ్బందులకు గురిచేసినా, దౌర్జన్యాలకు పాల్పడ్డ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు అహ్మద్, ఓరుగంటి శ్యాంసుందర్, నర్సిరెడ్డి, మహమ్మద్ ఖాన్, సాయి శ్రీనివాస్, వరప్రసాద్, జయరాజ్, చార్లెస్, శ్రీపతి శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి,పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



### కాంగ్రెస్ రైతుల ప్రభుత్వం

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి,జూన్ 22 (ప్రజాజ్యోతి): రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించి క్యాబినెట్ ద్వారా,ఆమోదం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు రైతులకు 2లక్షల రుణ మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని ఆయన అన్నమాట,ప్రకారం నేడు రుణమాఫీ చేయడం హర్షణీయం అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులందరు సంతోషంగా ఉన్నారని ఏక కాలంలో లక్షల రుణమాఫీ జరగడం ఇదే తొలిసారి అని అన్నారు. గత బిఆరెస్ ప్రభుత్వంలో రైతులు ఏ మాత్రం సంతోషంగా లేరని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులందరు ఆనందంగా ఉన్నారని,అలాగే ధరణి సమస్యలు కూడ అన్ని పరిష్కారం అవుతున్నాయని రైతులకు,సామాన్య ప్రజలకు మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, సింగిల్ విండో వైస్ సామ మోహన్ రెడ్డి, రాజీవ్ గాంధీ సంఘటన జిల్లా అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్, అన్ రెడ్డి జగన్ రెడ్డి,కాసుల అంజయ్య,తోట శ్రీనివాస్,బండారు ప్రకాష్ రెడ్డి, భోగభానుమతి,రజిత,పడాల సతీష్ చారి, పకీరు నర్సిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో... సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మిర్యాలగూడ, జూన్ 22,( ప్రజా జ్యోతి ): రెండు లక్షల రైతు రుణము ఇప్పి ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్లో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరకు దాదాపు 31 వేలకోట్ల రూపాయలను అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా రైతు రుణమాఫీ అమలు చేస్తుందని, రాబోయే రోజుల్లోరైతులకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తుందని అన్నారు. దేశానికి రైతే వెన్నెముకని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సలీం, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు ఆవుల బక్కారెడ్డి, పోలగాని వెంకటేష్ గౌడ్, జెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రాన్, చాంద్ పాషా, పోలిశెట్టి అజయ్, మల్సూర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో చెరువును తలపిస్తున్న వీధి

### పట్టించుకోని అధికారులు

తుంగతుర్తి జూన్ 22 (ప్రజా జ్యోతి) : నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తిలో శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి విధులు జలమయమయ్యాయి. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పక్కన ఉన్న వీధి. కురిసిన వర్షానికి చెరువును తలపిస్తుంది. అట్టి వీధిలో సిసి రోడ్డు నిర్మించిన పక్కన మురికి కాలువ నిర్మించకపోవడంతో కురుస్తున్న వర్షాలకు నీరు నిలువ ఉండడంతో వీధి గుండా తమ ఇళ్లకు చేరుకునే వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఏ చిన్న వర్షం వచ్చినా మీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదు. గతంలో ఈ వీధిలో సిసి రోడ్డు నిర్మాణం జరిగిన నీరు నిల్వ ఉండడం వల్ల తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా హాస్పిటల్ పక్క వీధి నుండి పోలీస్ స్టేషన్ వైపు వెళ్లడానికి గతంలో సిసి రోడ్డు నిర్మించారు. కానీ వర్షపు నీరు వెళ్లడానికి డ్రైనేజీ సౌకర్యం కల్పించలేదు దీంతో ఏ చిన్న వర్షం వచ్చిన నీరు నిలువ ఉండి ప్రజలు నడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి పక్కన మురికి కాలువను నిర్మించి వర్షపు నీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు



## బొడ్రాయి వార్షికోత్సవం

నార్కట్ పల్లి జూన్ 22( ప్రజా జ్యోతి) మండలంలోని గోపాలయపల్లి గ్రామంలో ఈనెల 26, 27వ తేదీలలో గ్రామ బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవాలను నిర్వహించినట్లు కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ధార యాదయ్య తెలిపారు. శనివారం ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం ఆవిష్కరించి ఉత్సవాలలో ప్రజలందరూ శాంతియుతంగా పాల్గొని ప్రజలతో గ్రామ అభివృద్ధికి ప్రత్యేక పూజలు చేయాలని, తద్వారా అందరిలో స్నేహభావం పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, నర్ర నరసింహారెడ్డి, బెల్లి గణేష్, మచ్చ రాజు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా అర్బన్ బ్యాంక్ ఎన్నికలు

### భారీ మెజారిటీతో గెలిచిన తడక రమేష్, కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం

### ఎన్నికల్లో తడక రమేష్ ప్యానెల్ విజయం

భూదాన్ పోచంపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి): దీ-పోచంపల్లి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎన్నికల అధికారి జి. శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉత్కంఠగా సాగిన ఎన్నికలలో మొత్తం 2301 మంది సభ్యులు ఓటు హక్కు ఉండగా కేవలం 1794 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో141 ఓట్లు రద్దు కాగా 1653 ఓట్లు సరైనవిగా ఎన్నికల అధికారులు గుర్తించారు. సాయంత్రం 6 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కాగా లెక్కింపు అర్ధరాత్రి రెండు గంటలకు చివరి ఫలితాలు విడుదలయ్యాయి. డైరెక్టర్లుగా ఎస్సీ రిజర్వేషన్ల నుండి కొండమడుగు ఎల్లస్వామి 1113, మహిళా రిజర్వేషన్ల నుండి ,గుండు కావ్య 1136,కర్నాటి భార్గవి 952 జనరల్ కేటగిరీలో తడక రమేష్,1194, కర్నాటి బాలసుబ్రమణ్యం 810,ఏలే హరి శంకర్ 711,సూరేపల్లి రమేష్ 680, రాజేంద్రప్రసాద్ 682,రాపోలు వేణు 670 విజయం సాధించారు. అనంతరం ఎన్నికల అధికారి గెలుపొందినట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం గెలుపొందిన వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల్లో తడక రమేష్ ప్యానెల్ విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

## గడ్డిపల్లిలో సివిల్ సప్లయ్ అధికారుల తనిఖీ



గరిడేపల్లి జూన్ 22(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లిలో ఒక రైస్ మిల్లులో సివిల్ సప్లయ్ జిల్లా అధికారులు శనివారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మిల్లులోని రికార్డులను పరిశీలించి ప్రభుత్వానికి అందించాల్సిన సిఎం ఆర్ బియ్యం వివరాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు. 15వేల 794 టన్నుల సిఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా కేవలం 1270 టన్నుల బియ్యం మాత్రమే అందించారని, ఇంకా 14,524 టన్నుల బియ్యం అందించాల్సి ఉందని ఈవిషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తనిఖీ లో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మోహన్ బాబు, డిఎం రాములు, హుజుర్నగర్, కోదాడ డిటిసిఎస్ అధికారులు రాజశేఖర్, రాంరెడ్డి, గరిడేపల్లి మండల తహసిల్దార్ కవితరెడ్డి, ఆర్ ఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





## మైనర్లకు బైక్ లు ఇస్తే... యజమానులపై కేసు నమోదు చేస్తాం

**డీఎస్పీ కే. రాజ శేఖర్ రాజు**

మిర్యాలగూడ, జూన్ 22,( ప్రజా జ్యోతి ): మైనర్లకు బైకులు, కార్లు ఇస్తే వాటి యజమానులపై కేసు నమోదు చేస్తామని మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు హెచ్చరించారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో మైనర్లు నడుపుతున్న సుమారు 300 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇకపై ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహించి పకడ్బందీగా చర్యలు చేపడతామని అన్నారు. మైనర్లకు బైకులు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి**

**సాధారణ కాన్పులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 22(ప్రజాజ్యోతి):ఆరోగ్య సమస్యలపై వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందాలని, ఆసుపత్రిలో రోగులకు మంచి నాణ్యమైన వైద్యం అందాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తదుపరి హాజరు శాతం పతిశీలించి దిశానిర్దేశం చేశారు.ఆసుపత్రిలో వచ్చిన రోగులను కలెక్టర్ వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఐసీయూలో బెడ్స్, డ్రగ్స్ అలాగే నిరంతరం శానిటేషన్ చేపట్టాలని అలాగే ప్రసూతి కోసం వచ్చే గర్భిణీలకు ఎక్కువగా సాధారణ కాన్పులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఆసుపత్రులలో ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చూడాలని అన్నారు.ఆసుపత్రిలోని జనరల్ క్యాజువాలిటి, ఆర్థో వార్డు లను తనిఖీ చేసి రోగులతో అందుతున్న వైద్యం సేవల గురించి ఆడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన వాటిని ఒక నివేదిక రూపంలో అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.నర్వోత్తం,డా. నర్సంహ,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీకి మంత్రివర్గం

# ఆమోదం హర్షనీయం

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఒకే దాపాలో రెండు లక్షల రుణమాఫీ**

**ఎమ్మెల్యే మందుల సామేలు**

తిరుమలగిరి జూన్ 22 (ప్రజా జ్యోతి): వ్యవసాయ రుణా మాఫీకి మంత్రివర్గం ఆమోదం చేయడం హర్షనీయం అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మే 6 2022 రోజున వరంగల్ రైతు డిక్లరేషన్ లో రెండు లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చిందని నేడు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని ఒకే దాఫాలో రెండు లక్షల వరకు వ్యవసాయ రుణాల రుణమాఫీకి మంత్రివర్గం ఆమోదం చేయడం హర్షినియమని అన్నారు డిసెంబర్ 12 2018 నుంచి డిసెంబర్ 9 2023 లోపు తీసుకున్న రుణాలకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని దాదాపు 48 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 2024 లోపు రుణమాఫీ కి పూర్తి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని మరో మారు గుర్తు చేశారు గత ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరిట మోసం చేసిందని కానీ రైతన్నలను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆయన అన్నారు అలాగే గత ప్రభుత్వంలో ఏనాడు మున్సిపాలిటీలో కౌన్సిలర్లను అధికారుల అభిప్రాయాలను తెలుసుకోకుండా వారికి ఇష్టం వచ్చినట్టు నడిపరని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అందరి అభిప్రాయాలతో మున్సిపాలిటీని అభివృద్ధి వైపు నడిపిస్తానని ఆయన అన్నారు మున్సిపాలిటీలోని ఒక్కొక్క కౌన్సిలర్ కు 25 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపామని త్వరలో తిరుమలగిరిలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఏర్పాటు అవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ సోషల్ మీడియా ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ జుమీలాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విత్తనాలు కొనుగోలు చేసిన

# రైతులకు బిల్లులు ఇవ్వాలి

**జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి**

పెన్ పహాడ్ జూన్ 22(ప్రజా జ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలో విత్తన విక్రయ దుకాణాలను ఆకస్మికంగా జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేసిన జి శ్రీధర్ రెడ్డి పెన్ పహాడ్ మండలంలోని దూపహాడ్ గ్రామంలో విత్తన షాపులు, మాచారం గ్రామంలో పంటల సాగును పరిశీలించారు. ఈ





సందర్భంగా విత్తన డీలర్స్ ను ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి పలు సూచనలుచేశారు. విత్తనాలు అమ్మేటప్పుడు రైతులకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మకాలు జరపాలని అన్నారు.ఏమైనా తప్పిదాలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్, ఏ ఈ ఓ గోపీ,విత్తన డీలర్ బిట్టు హరీష్, రైతులు పాల్గొన్నారు.